క్లుప్తంగా

తాటిచెట్లు నరికిన వ్యక్తులపై ఫిర్యాదు

సంగెం : మండలంలోని పల్లారుగూడ రెవెన్యూ గ్రామ పరిధిలోని వాల్యాతండాలో తాటిచెట్లను నరికిన గుగులోతు విజయ్‌సింగ్, జేసీబీ డ్రైవర్ బొంత అనిల్‌కుమార్‌పై గౌడ సంఘం అధ్యక్షుడు కక్కెర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ స్వరూపకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మీడియాతో మాట్లాడారు. తమకు జీవనోపాధి అయిన రెండు తాటిచెట్లను నరికివేశారని తెలిపారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తొలగించాడని చెప్పారు. విజయ్‌సింగ్, అనిల్‌కుమార్‌లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటకు చెందిన జిల్లా నాయకుడు వైనాల కార్తీక్ బీఆర్‌ఎస్ మంగళవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లో పని చేసేందుకు తనకు వీలు కల్పించలేదని తెలిపారు. తన రాజకీయ భవిష్యత్, సమాజ సేవ కోసం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు రాజీనామా లేఖను పంపినట్లు స్పష్టం చేశారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన గుండ చిన్న రమేశ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.5 వేల సాయం అందజేశారు. ఆయన అందించిన నగదును ఆ పార్టీ నాయకులు అల్లం మర్రెడ్డి, తోట కమలాకర్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, మాదాసి రాంబాబు, కొమ్ము మల్లస్వామి, సదానందం, బొందాలు, ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నెక్కొండ : నేడు (బుధవారం) మండలంలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ డీఈ (ఆపరేషన్స్) శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల కింద చెట్ల కొమ్మలను నరికివేయనున్న క్రమంలో మండలంలోని పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెన్నారావుపేట ఫీడర్ పరిధిలో..

చెన్నారావుపేట : మండలంలోని చెన్నారావుపేట ఫీడర్ పరిధిలోని 33 కేవీ లైన్ మెయింటెనెన్స్ పనులు జరుగుతున్న క్రమంలో చెన్నారావుపేట, అమీనాబాద్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాల్లో నేడు (బుధవారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డీఈఈ శ్రీధర్, ఏఈ జోగానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 12 సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు మంగళవారం అందజేసినట్టు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోతే ఆందోళన చెందాల్సిన పనిలేదని, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వివరాలతో కూడిన సమాచారం అందజేస్తే సీఈఐఆర్ ద్వారా ఆచూకీ కనిపెట్టి పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



తొర్రూరు రూరల్: రాష్ట్రంలోని మత్స్య కార్మికులను ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొత్తూరు రమేశ్, చిల్లా సహదేవ్ కోరారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని మిషన్ భగీరథ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపిని కలిసిన సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేట : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పర్వతగిరి : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



సంగెం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు



రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

నర్సంపేట : దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రామానంద్, రవీందర్‌రావు, శ్రీనివాస్, సాంబయ్య మాట్లాడారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్‌రెడ్డి, నాయకులు నూనె పద్మ, వేముల సారంగంగౌడ్, దుడేలా సాంబయ్య, మెరుగు సాంబయ్య, ఇస్లావత్ పద్మబాయి, ఆడెపు రమాదేవి, నాడెం నాగేశ్వర్, మోటం రవికుమార్, గాజుల రమేశ్, లక్కర్సు రమేశ్, పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి, గిరగాని రమేశ్, పుల్లూరి చిన్న రవి, కొల్లూరి శ్రీహరి, గడ్డమీది తిరుమల్, గోపు మహేందర్‌రెడ్డి, బిట్ల మనోహర్, మైదం రాకేశ్, దేశి సాయిపటేల్, తక్కళ్లపల్లి ఉమ, బాణాల ప్రసన్న, గద్ద జ్యోతి, నాకినబోయిన అమల, దేశిలక్ష్మి, వజినపల్లి శారద, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ ఫ్లెక్సీకి టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాజీవ్‌గాంధీ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, నాయకులు సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, రాచకొండ



నెక్కొండ : నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో..



రాయపర్తి : నివాళులర్పిస్తున్న నాయకులు



వర్ధన్నపేటలో..

రఘు, బండి శివకుమార్, సింగం ప్రశాంత్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఈదునూరి దిలీప్, మహ్మద్ అన్వర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, టౌన్ అధ్యక్షుడు కూసం రాంచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు కందికట్ల అనిల్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ సరోజిని లచ్చునాయక్, నాయకులు సునీల్‌రావు, కంటెం సుధాకర్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఎంపీపీ కళావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. రాజీవ్‌గాంధీ హయాంలోనే గ్రామ పంచాయతీలకు అధికారాలు బదలాయించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, ఆగపాటి రాజు, గుండేటి రాజు, శ్రీకర్, పులి సాంబయ్య, అప్పాల కవిత, రామకృష్ణ, మోహన్, రవి, షకీల్, అనిరుధ్, కార్తీక్, ఖాజా పాషా, ప్రతాప్, యాకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సాధు మధుసుధన్‌రెడ్డి, కేతిడి వీరారెడ్డి, యాకయ్య, సదయ్య, రమేశ్, వీరన్న, బండి పద్మ, హరీశ్, రూపిక శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి



నర్సంపేట : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ బలపర్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే యువతకు ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. నేడు (బుధవారం) ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్‌లో నిర్వహించనున్న సమావేశానికి పట్టభద్రులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి, రుద్రగూడెం, నల్లబెల్లి, కొండాయిల్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లబెల్లి పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, బొట్ల పవన్, గండె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు కొమ్ము రమేశ్ యాదవ్, తాటిపెల్లి శివకుమార్, బొడ్డుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని రాజ్యతండా, గిర్నిబావి, చాపలబండ, మధిర, మందపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్‌చార్జ్ శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ వేయకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు గుండెకారి రంగారావు, మోడెం సాగర్, రాజు, చాంద్‌పాషా పాల్గొన్నారు.

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్‌లో నిర్వహించిన ప్రచారంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ కత్తెరపల్లి దామోదర్ మాట్లాడారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ బొమ్మ ఉజ్వల్‌కుమార్, కార్పొరేటర్ మనోహర్, మాజీ కార్పొరేటర్ బాలు, నాయకులు లవ్‌రాజు, మిద్దెపాక విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా వీసీ పోస్టులు భర్తీ చేయాలి

నర్సంపేట: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లోని వీసీల పదవీ కాలం ముగుస్తున్నందున రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులకు మాత్రమే అవకాశం కల్పించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్‌ఎఫ్‌ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ కోరారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో వారికి అనుకూలంగా ఉన్నవ్యక్తులకే వీసీ పోస్టులను కట్టబెట్టి యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ వీసీలను నియమించాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్‌లపై ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్‌గా పది సంవత్సరాల అనుభవం లేని వారిని, ఇంటర్నేషనల్ రీసెర్చ్ చేయని వారిని గత ప్రభుత్వం వీసీలుగా నియమించడం వల్ల ఇబ్బందులు కలిగాయని, ప్రస్తుత ప్రభుత్వం అలాంటి తప్పిదాలు చేయకుండా అనుభవజ్ఞులైన వారిని నియమించాలని కోరారు. ఇప్పటికైనా యూనివర్సిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వర్షన్, శివమణి, రాకేశ్, రమ, వెంకటేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

వేణుగోపాలస్వామి కల్యాణం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని మహిమాన్విత రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం నాలుగోరోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం, పల్లకి సేవ నిర్వహించారు. అర్చకుడు ఆరుట్ల మాధవమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు రుక్మిణీ సత్యభామసమేత వేణుగోపాలస్వామి కల్యాణం కనులపండువగా జరిపించారు. భజనమండలి భక్తులు కీర్తనలు ఆలపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని పూజించారు.



గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

నర్సంపేట: అంబేడ్కర్‌నగర్ గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు, పట్టాలు ఇస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు మహాజన సోషలిస్టు ఉద్యమ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీపీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నర్సంపేటలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి త్వరలో పట్టాలు ఇస్తామని, వరంగల్ రోడ్డులోని అంబేడ్కర్ నగర్, మాదన్నపేట రోడ్డు, నెక్కొండ రోడ్డు గుడిసె వాసుల్లో అర్హులైనవారికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలగం రవి, కుమ్మరికుంట్ల శ్రీకాంత్, గుంపుల మాలతిలత, బోయిని నారాయణ, బాబు, యాకన్న, పద్మ, స్వరూప, సమ్మక్క, నవత, హుస్సేన్‌బీ, కందిక యాకయ్య, సరోజన, నిర్మల, విజయ, చింతం సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు

నర్సంపేట : మనువాద బీజేపీ నుంచి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జ తారకం, రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడే శక్తి కాంగ్రెస్ ఇండియా కూటమికే ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మనువాద బీజేపీని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం

గీసుకొండ : మండలంలోని మరియపురంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్‌లో నేడు (బుధవారం) పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15, 16 డివిజన్ల తోపాటు మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు పాల్గొనాలని కోరారు. ఉదయం 8 గంటలకు జరగనున్న సమావేశంలో పరకాల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ వొడితెల ప్రణవ్ పాల్గొంటారని వివరించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల కుటుంబాలను ఆదుకోవాలి

ఐనవోలు : గొర్రెలు, మేకల పెంపకందారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాల మాజీ చైర్మన్ మేకల కేదారి కోరారు. వనమాల కనపర్తిలో ఇటీవల మేకలు మృత్యువాత పడగా మంగళవారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అప్పుడే మొలసిన నామును తిన్న 33 మేకలు మృత్యువాత పడినట్లు అనుమానించారు. వీటి విలువ సుమారు 5లక్షల వరకు ఉంటుందన్నారు. జక్కుల సారయ్యకు చెందిన 8, జక్కుల అశోక్‌కు చెందిన 6, జక్కుల సారయ్యకు చెందిన 5, చల్లా ఐలయ్యకు చెందిన 3, చల్లా వెంకటమ్మకు చెందిన 2, జక్కుల ప్రశాంత్‌కు చెందిన 6 మృతి చెందాయని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించిన ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరారు. జక్కుల రవి, బోయిన వెంకన్న, దాసరి చేరాలు, అర్కాల కుమారస్వామి, బండి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

గీసుకొండ : పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే ఇంటర్మీడియట్‌లో చేరాలని మండలంలోని కొనాయమాకుల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.కుమార్ తెలిపారు. కళాశాలలోని తెలుగు, ఇంగ్లీష్ మీడియం మొదటి సంవత్సరం కోర్సుల్లో చేరాలని కోరుతూ ఆ కళాశాల అధ్యాపకులు మండలంలోని పలు గ్రామాల్లో, గ్రేటర్ వరంగల్ పరిధిలో మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. జూన్ 1వ తేదీ నుంచి కళాశాల ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల మోసపూరిత ప్రచారానికి ఆకర్షితులు కావద్దని చెప్పారు.



ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

కాంగ్రెస్‌తోనే నిరుద్యోగ సమస్య పరిష్కారం

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మోడెం ఎల్లాగౌడ్ స్పష్టం చేశారు. మండలంలోని బుధరావుపేటలో మంగళవారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని శ్రేణులకు సూచించారు. గత ప్రభుత్వం అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగట్టిన వ్యక్తిగా మల్లన్న గుర్తింపు పొందాడని చెప్పారు. పేదలకు అండగా నిలుస్తున్న మల్లన్నను యువత ఆదరించి గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు పల్స ప్రశాంత్, మహేశ్, మొలకల మురళి, నజీర్, శివ, నాగరాజు, ఉపేందర్, హనీశ్, వినోద్, అక్రమ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లాగౌడ్

పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

దుగ్గొండి : ప్రభుత్వం, విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎంపీడీఓ లెక్కల అరుంధతి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలోని స్వామిరావుపల్లి, వెంకటాపురం శివారు లక్కమారిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఆమె సందర్శించి పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని, నిర్దేశించి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం జరగకుండా చూడాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఘుపతి, శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి



గీసుకొండ : ప్రచారం చేస్తున్న నాయకులు



రాయపర్తి : కొండూరులో..

● బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాంబాబు

గీసుకొండ : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టబద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీజేపీ బలపర్చిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గట్టికొప్పుల బాబు కోరారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ధర్మారంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా వాకర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. బీజేపీ హయాంలోనే సుపరిపాలన అందుతుందని చెప్పారు. యువత, మేధావులు, పట్టభద్రులు ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గోదాసి అశ్విన్‌కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి జాలిగపు రాంప్రసాద్, పర్ష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొగిలిచర్లలో..

మొగిలిచర్లలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు శివకుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేశ్, డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేశ్, లెంకలపెల్లి స్వామి, వీరస్వామి, మల్లికార్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, మైలారం గ్రామాల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ప్రేమేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నూనె అనిల్, ఎనగందుల శ్రావణ్‌కుమార్, తాళ్ల సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు

నర్సంపేట : మండలంలోని పలు ప్రైవేట్ స్కూళ్లలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు తెలిపారు. సదరు పాఠశాలల యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో నాగరాజు మాట్లాడారు. పలు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయని తెలిపారు. యూనిఫామ్స్, వేసవి తరగతుల పేరుతో అదనంగా ఫీజు వసూలు చేస్తూ ప్రైవేటు పాఠశాలల్లో మార్కుల శాతం రాకున్నా వచ్చినట్లు కరపత్రాలు తయారు చేసి గ్రామాల్లో పంచుతున్నారని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారుర్లు చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమావేశంలో నాయకులు వంశీ, ఈశ్వర్, రాకేశ్, బన్నీ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

జీలుగ విత్తనాలు వినియోగించుకోవాలి

తొర్రూరు : మండలంలోని రైతులు సబ్సిడీపై జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కుమార్ యాదవ్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పలువురు రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను మంగళవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం జీలుగను 65 శాతం రాయితీపై రైతులకు అందిస్తోందని తెలిపారు. 30 కిలోల బస్తాకు రూ.1,116 చెల్లించాలని చెప్పారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులు వెంట తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.